ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

# సింగిడి


ప్రతి రంగూ ఓ నిజం
singidinews.com

ఆదివారం 30 ఆగస్టు 2026
సంపుటి: 1 సంచిక: 74 పేజీలు 12 వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

## హర్మ్యాజ్ సంక్షోభం

గల్ఫ్‌లో చిక్కుకున్న
400 నౌకలు, 6000 మంది సిబ్బంది



ఆరు నెలలుగా కొనసాగుతున్న మధ్యప్రాచ్య సంక్షోభం
అంతర్జాతీయ షిప్పింగ్‌పై 70 దాడులు, 19 మంది నావికుల మృతి
ఇంధనం, ఎరువుల సరఫరా గొలుసులపై తీవ్ర ప్రభావం
పరిష్కారానికి కృషి చేయాలని సభ్య దేశాలకు ఐఎంఓ పిలుపు

2



2

ఉజ్బెకిస్థాన్లో ప్రధాని మోదీకి
అధ్యక్షుడు మిర్జియోయెవ్
## ఘన స్వాగతం!

'సింగరేణి' రివ్యూలో
# ఏం మాట్లాడుకున్నరు

**మాకు అనుమానాలున్నాయి** | **వెంటనే నిజాలు వెల్లడించాలి**

### రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**ఇదేం పద్ధతి చైర్మన్ సాబ్... ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెడుతున్నారు**

**హెచ్ఎంఎస్ రియాజ్ అహ్మద్**

సింగరేణిలో గోదావరిఖని రివ్యూ సమావేశం దుమారం రేపుతున్నది. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాగూర్ తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సింగరేణి వ్యాప్త రివ్యూ సింగరేణి అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది.ఏ అధికారంతో సింగరేణి ఉన్నతాధికాలతో ఓ ఎమ్మెల్యే తన కార్యాలయంలో రివ్యూ నిర్వహించారని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ అభ్యంతర వ్యక్తం చేశారు. ఈ మేరకు గోదావరిఖని బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయంలో చందర్ ప్రెస్‌మీట్ నిర్వహించగా , హెచ్ఎంఎస్ కేంద్ర కార్యాలయంలో రియాజ్ మీడియాతో మాట్లాడారు.

(గోదావరిఖని ప్రతినిధి - సింగిడి)




మీడియాతో మాట్లాడుతున్న చందర్ తదితర నేతలు

సింగరేణిలో గోదావరిఖని రివ్యూ సమావేశం దుమారం రేపుతున్నది. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాగూర్ తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సింగరేణి వ్యాప్త రివ్యూ సింగరేణి అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది.ఏ అధికారంతో సింగరేణి ఉన్నతాధికాలతో ఓ ఎమ్మెల్యే తన కార్యాలయంలో రివ్యూ నిర్వహించారని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ అభ్యంతర వ్యక్తం చేశారు. ఈ మేరకు గోదావరిఖని బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయంలో చందర్ ప్రెస్‌మీట్ నిర్వహించగా , హెచ్ఎంఎస్ కేంద్ర కార్యాలయంలో రియాజ్ మీడియాతో మాట్లాడారు. సింగరేణి అధికారుల తీరుపై, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన రివ్యూ మీటింగ్‌పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సమావేశంపై తమకు తీవ్ర అనుమానాలు ఉన్నాయన్నారు. డైరెక్టర్ ఆపరేషన్స్ సూర్యనారాయణతో పాటు సింగరేణి జీఎంలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్షలో పాల్గొనడంపై వారు ప్రశ్నలు సంధించారు. సింగరేణికి సొంత బోర్డు, సీఎండీ, డైరెక్టర్లు, ప్రత్యేక పరిపాలనా వ్యవస్థ ఉన్నప్పుడు.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. ఈ సమావేశానికి ఎవరి అనుమతి ఉందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశం వివరాలు, మినిట్స్‌ను బహిర్గతం చేయాలని కోరారు. సింగరేణి ఆస్తులు, భూములు, కార్మికుల ప్రయోజనాలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నారా అనే అంశంపై యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని అన్నారు. సింగరేణిని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో సింగరేణి నిధులతో రూ.500 కోట్లతో సిమ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కార్మికుల క్వార్టర్లను కూల్చివేసి వారిని రోడ్డున పడేస్తోందని విమర్శించారు.సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి వాస్తవాలను వెల్లడించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల్లో సమీక్షలు నిర్వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సీనియర్ నాయకులు కౌశికహరి, ఏనుగు రవీందర్ రెడ్డి,వ్యాళ్ల హరీష్ రెడ్డి ఇతర నాయకులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

### సీడీప రూల్ ఎటుపోయింది ?

*ఎమ్మెల్యే ఆఫీసుకు రివ్యూకు వెళ్లిన ఉన్నతాధికారుల అంశంపై హెచ్ ఎం ఎస్ నేత రియాజ్ అహ్మద్ సైతం స్పందించారు. సోషల్ మీడియా వేదికగా ఆయన ఘాటు వ్యాఖ్యలు చేసారు. చైర్మన్ సార్ సింగరేణి ఆత్మగౌరవాన్ని కాపాడండి అంటూ మొదలెట్టారు. గత చైర్మన్ శ్రీధర్ మంత్రులు,ఎమ్మెల్యేల ఇళ్లకు అధికారులు పోతే తక్షణమే వారి సంగతిచూసేవారన్నారు. మరి మీరెందుకు చూస్తలేరని ఆయన ప్రశ్నించారు. పొలిటికల్ గా ఇన్ఫ్లుయెన్స్ అవుతున్న అధికారుల తీరుపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి తరహాలో ఎమ్మెల్యే ఆఫీసులో సమీక్ష సమావేశమైతదా ? అసలు ఎమ్మెల్యేతో సమీక్ష ఉంటదా అని నిలదీసారు. పీఏ పిలిస్తే కార్పోరేటర్లు,ఎమ్మెల్యే ముందర చేతులుకట్టుకుని ఉన్నతాధికారులు కూర్చుంటారా. ఇదేం పదతి అంటూ నిలదీశారు. తక్షణమే అధికారులపై చర్యలు తీసుకుని సింగరేణి 137 ఏళ్ల చరిత్రను కాపాడాలని వారు డిమాండ్ చేసారు.*




హెచ్ ఎం ఎస్ నేత రియాజ్ అహ్మద్



ఉద్యమకారుల రుణం తీర్చుకోవడం
## ప్రభుత్వ బాధ్యత
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకోవడం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రితో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ భేటీ అయింది. కమిటీ సభ్యులు కేశవరావు, కోదండ రామ్, రాములునాయక్, మోతె శోభన్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీలతో జరిపిన సంప్రదింపుల వివరాలతో కూడిన నివేదికను సీఎంకు అందజేశారు. ఉద్యమకారుల గుర్తింపు కసరత్తును జాప్యం లేకుండా పూర్తి చేయాలని సీఎం వారికి సూచించారు. ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేసి డిజిటల్ దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇచ్చేందుకు, పింఛన్, హెల్త్‌కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నట్లు కమిటీ వెల్లడించింది

- హైదరాబాద్, ఆగస్టు 29(సింగిడి)

ఓటర్ల తొలగింపుపై
## సీఈసీకి సీఎం లేఖ
గడువు 4 వారాలు పొడిగించాలని విజ్ఞప్తి

**తెలంగాణలో 92.86 లక్షల ఓట్లు పోయాయన్న రేవంత్ రెడ్డి**
**అర్హులైన వారు ఓటు కోల్పోకుండా సమగ్ర పరిశీలన జరపాలని విన్నపం**
**ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రతను కల్పించాలన్న సీఎం**



2

తెలంగాణలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల కమిషనర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా ఏకంగా 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన నోటీసులు, పరిశీలనలు వెలువడటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

- హైదరాబాద్, ఆగస్టు 29(సింగిడి)

'సర్' నోటీసుల జారీపై కలెక్టర్లకు
## సీఈవో సుదర్శన్ రెడ్డి కీలక సూచనలు

**కలెక్టర్లతో తెలంగాణ సీఈవో సమీక్ష**

బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు వ్యక్తిగతంగా నోటీసులు అందించాలని ఆదేశం
విచారణకు రెండు రోజుల ముందే ఓటర్లకు సమాచారం ఇవ్వాలని స్పష్టం
నోటీసులకు వారం రోజుల్లోగా వివరణ ఇచ్చే నిబంధనను కఠినంగా అమలు చేయాలి
అభ్యంతరాలు, ఫిర్యాదుల వివరాలను
ప్రతి వారం రాజకీయ పార్టీలకు అందించాలని సూచన

2




తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి
## మహారాష్ట్ర అనుమతే లక్ష్యం

**ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి**
**భారీ లిఫ్టులు లేకుండా గ్రావిటీ ద్వారా 80 టీఎంసీల తరలింపునకు ప్లాన్**
**సెప్టెంబర్ 1న కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రాల చర్చలు**



2

ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రాణహిత నదిపై తుమ్మిడిహట్టి వద్ద నిర్దేశిత ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వ అంగీకారం పొందడమే తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై సెప్టెంబర్ 1న కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్రాష్ట్ర చర్చల నేపథ్యంలో, ఆయన సచివాలయంలో ఉన్నత స్థాయి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. - హైదరాబాద్, ఆగస్టు 29(సింగిడి)



2

ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్‌పై
## మజ్లిస్ వేటు

**తనను, పార్టీని అప్రతిష్టపాలు చేసే కుట్ర అని రహ్మత్ బేగ్ వ్యాఖ్య**

**వీడియోలపై సైబర్ క్రైమ్ పోలీసులకు ముందే ఫిర్యాదు చేశానని వెల్లడి**

తెలంగాణ ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్‌ను ఎంఐఎం పార్టీ నుంచి బహిష్కరించడం తెలిసిందే. సోషల్ మీడియాలో ఆయనకు సంబంధించిన కొన్ని అభ్యంతరకర వీడియోలు వైరల్ కావడంతో పార్టీ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. అయితే, ఆ వీడియోలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతతో సృష్టించిన డీప్‌ఫేక్ వీడియోలని, తనను అప్రతిష్ఠపాలు చేసేందుకే ఈ కుట్రకు పాల్పడ్డారని రహ్మత్ బేగ్ ఆరోపించారు. పార్టీ బహిష్కరణకు ముందే తన కుటుంబంతో కలిసి మక్కా వెళ్లిన రహ్మత్ బేగ్, అక్కడి నుంచే ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. హైదరాబాద్‌లోని తన స్నేహితులు ఫోన్ చేసి సోషల్ మీడియాలో కొన్ని అశ్లీల వీడియోలు వైరల్ అవుతున్నట్లు సమాచారం అందించారని ఆయన పేర్కొన్నారు.

హైదరాబాద్, ఆగస్టు 29(సింగిడి)

## కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలి
మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి


**కాంగ్రెస్ పార్టీలో వర్గపోరును అరికట్టి, క్రమశిక్షణ పెంచాలని సూచన**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అడ్డంకులు సృష్టించవద్దని హితవు**
**ఉచితాలు క్రమంగా తగ్గించాలన్న గుత్తా సుఖేందర్ రెడ్డి**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో మార్పులు చేపట్టాల్సిన అవసరం ఉందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కేబినెట్ పునర్వ్యవస్థీకరణ ద్వారా ప్రభుత్వం పనితీరులో నూతనోత్తేజం వస్తుందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలను అరికట్టి, క్రమశిక్షణను కఠినంగా అమలు చేయాలని సూచించారు. ప్రస్తుతం రాజకీయ పార్టీలలో క్రమశిక్షణ కొరవడిందని గుత్తా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలోని గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సీనియర్ నేత చిన్నారెడ్డి పార్టీ నియమావళిని అతిక్రమించి మాట్లాడటం సరికాదని, హద్దులు దాటే వారిపై చర్యలు తీసుకోకపోతే పార్టీకే నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు.

హైదరాబాద్, ఆగస్టు 29(సింగిడి)



2



2

వైసీపీ హయాంలో
## మత మార్పిడులు
చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో ఉండాలంటే మతం మారాల్సిందేనని, ఆ పార్టీ నేతలు బలవంతపు మత మార్పిడులకు పాల్పడ్డారని సీఎం చంద్రబాబు సంచలన ఆరోపణలు చేశారు. అరకు పర్యటనలో భాగంగా నిర్వహించిన సంజీవని కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అరకు ఆగస్టు 29(సింగిడి)

రక్షకులుగా
ఉండాల్సిన వారే
## భక్షకులుగా..
సీఎం రేవంత్ పై
హరీష్ రావు
తీవ్ర విమర్శలు

2

ఎంబీబీఎస్ విద్యార్థిని
## ఆత్మహత్య

**హైదరాబాద్‌లో విషాద ఘటన..**
**నీట్ పీజీ కోసం సిద్ధమవుతున్న యశ్వీత గుర్తింపు**
**ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వద్ద ఘటన.. కేసు నమోదు చేసిన పోలీసులు**
**మృతురాలు కర్నూలుకు చెందిన వ్యాపారి ఏకైక కుమార్తె**

2

సెప్టెంబర్
8, 9 తేదీల్లో టీచర్లకు
## ప్రత్యేక టెట్

**ఇన్-సర్వీస్ టీచర్లకు టెట్ షెడ్యూల్ విడుదల**
**సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఆన్‌లైన్ పరీక్షలు**
**మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరు**
**రోజుకు మూడు షిఫ్టుల్లో పరీక్షల నిర్వహణ**

2

## 22ఏ భూముల సమస్యలపై పోరుబాట

**బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో రాంచందర్ రావు కీలక భేటీ**
**మరో రెండు పోరాటాలకు రెడీ అవుతున్న తెలంగాణ బీజేపీ**
**సెప్టెంబర్ 5, 6 తేదీల్లో 22ఏ భూముల వ్యవహారంపై దీక్ష**

2

